

వంద మాటలు చెప్పడం కంటే,
ఒక మంచి పని చేసి చూపడం మేలు.
- కందుకూరి వీరేశలింగం


# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 సంచిక : 40 ఎడిటర్ : నరేష్ సాకే వారసంచిక ( 2-05-2021 ) పేజీలు : 5

/ janaswaramNEWS / 9642067900


## ఆక్సిజన్... అత్యవసర ఔషధాల కొరతపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకింత నిర్లిప్తత? శ్రీ పవన్ కళ్యాణ్ గారు...



న్యూస్ ( జనస్వరం ) : విజయనగరం మహారాజా ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక కరోనా బాధితులు మృతి చెందటం... విశాఖపట్నంలో ఆసుపత్రిలో బెడ్స్ లేకపోవడంతో చనిపోవడం లాంటి దురదృష్టకర ఘటనలు గురించి తెలుసుకొంటుంటే మనసు వికలం అవుతోంది. ప్రాణాలు నిలుపుకొనేందుకు ఆసుపత్రికి వస్తే అక్కడ ప్రాణవాయువు అందుబాటులో ఉండటం లేదు. రాష్ట్రంలో ఆక్సిజన్ అందక ప్రాణాలుపోతున్నా, అత్యవసర ఔషధమైన రెమిడెసివర్‌నుబ్లాక్‌మార్కెట్లోలక్షలరూపాయలకు అమ్ముతున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లిప్త ధోరణితో వ్యవహరించడం దురదృష్టకరం. ఒక్కో ఇంజక్షన్ ను రూ.40వేలకు అమ్ముతుంటే సామాన్యులు, పేదలు తమ ప్రాణాలను ఎలా కాపాడుకోలగరు? రాష్ట్రంలో ఆసుపత్రులకు ఆక్సిజన్ సక్రమంగా అందటం లేదు. విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సైతం ఆక్సిజన్ కొరత మూలంగాను, బెడ్స్ అందించలేకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. వేల కొద్దీ అంబులెన్సులు ఏర్పాటు చేశామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం వాటిలో రోగులను ఆసుపత్రులకు మాత్రం తరలించలేకపోతోంది. వాటి కోసం ఎన్నిసార్లు ఫోన్ చేసినా ప్రయోజనం ఉండటం లేదని రోగుల బంధువులు బాధపడుతున్నారు. జిల్లాలవారీగా రెమిడెసివర్ ఇంజక్షన్లకు, ఆక్సిజన్ కోసం ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేశామని ప్రకటించారు. అసలు ఆ అధికారులు ఏ విధంగానూ స్పందించడం లేదు అని ప్రజలు చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అలాంటప్పుడు అధికారులను నియమించి ఏం ప్రయోజనం? ఆక్సిజన్ డిమాండ్, సరఫరా... వినియోగంపై అత్యవసర ఆడిట్ చేపట్టి ఆక్సిజన్ నిరంతరాయంగా సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలి. ఔషధాల బ్లాక్ మార్కెట్ ను అడ్డుకొనే చర్యలు చేపట్టాలి.

ప్రతి 20 నిమిషాలకు ఒకరు కరోనాతో చనిపోతున్నారని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అంతకంటే ఎక్కువ మంది చనిపోతున్నారు అని క్షేత్ర స్థాయి సమాచారం. ఆక్సిజన్ అందక చనిపోతున్నా అలాంటిదేమీ లేదంటూ... శ్మశానంలో ( మిగతా 3 లో )

## తక్షణమే పదో తరగతి... ఇంటర్మీడియెట్ పరీక్షలను రద్దు చేయాలి...




న్యూస్ ( జనస్వరం ) : కరోనా సెకెండ్ వేవ్ విజృంభించిలక్షలమందిబాధపడుతున్నవిపత్కర సమయంలో పదో తరగతి, ఇంటర్ పరీక్షలను నిర్వహించాలనే మొండి వైఖరితో ముఖ్యమంత్రి శ్రీ జగన్ రెడ్డి గారు విద్యార్థులను, వారి తల్లితండ్రులను ఆందోళనలోకి నెట్టివేశారని... ఈ వైఖరిని నిరసిస్తూ జనసేన పార్టీ వీర మహిళ విభాగం రాష్ట్రవ్యాప్తంగా నిరసన దీక్షలు చేపట్టింది. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి సూచనలు మేరకు - కోవిడ్ నేపథ్యంలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ వీర మహిళ విభాగం నేతలు, సభ్యురాళ్ళు తమ ఇళ్లలోనే దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ నేతలు మాట్లాడుతూ... “కరోనా రెండవ దశ ఉధృతి భయాందోళనలు కలిగిస్తోంది. ఇల్లు దాటాలంటేనే భయపడుతున్నాం. ఈ పరిస్థితుల్లో షెడ్యూల్ ప్రకారమే విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెప్పడం బాధాకరం. కేంద్ర ప్రభుత్వమే కేంద్ర స్థాయిలో సి.బి. ఎస్.ఈ. పరీక్షలను రద్దు చేశారు. పలు రాష్ట్రాలు కూడా విద్యార్థులకు పరీక్షలు ( మిగతా 3 లో )

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమా.. తక్షణమే పదవ తరగతి మరియు ఇంటర్ పరీక్షలు రద్దు చేయాలి : జగ్గయ్యపేట జనసేన నాయకులు



జగ్గయ్యపేట ( జనస్వరం ) : దేశంలో అదే విధంగా రాష్ట్రంలో కరోనా రెండవ వేవ్ విజృంభిస్తున్న తరుణంలో ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి పదవ తరగతి మరియు ఇంటర్ పరీక్షలు రద్దు చేపించాలని కోరుతూ పట్టణ విద్యార్థులు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు ఈమని కిషోర్ కుమార్ కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యం పట్ల ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారికి ఈ మాత్రం బాధ్యత లేదని అర్థమవుతుంది అని, రాష్ట్ర వ్యాప్తంగా కోవిడ్ కేసులు పెరుగుతూ ఉంటే పదవ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు రద్దు చేయమని విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతుంటే ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్టు వ్యవహరిస్తుందని ఆయన మండి పడ్డారు. ఈ విపత్కర పరిస్థితుల్లో మీరు నిర్వహించే ఈ పరీక్షల వలన విద్యార్థులనే కాకుండా వారి కుటుంబాలను కూడా కరోనా ముప్పులోకి నెట్టేస్తున్నారని, సీ బీ ఎస్ ఈ కూడా పరీక్షలను రద్దు చేసిందని, ఒక్క ఏపి ప్రభుత్వానికే మిలట్రీ నియామకాల ఇబ్బంది వచ్చిందా అని ఆయన ప్రశ్నించారు. విద్యార్థులు కూడా కరోన తాకిడికి కళాశాలకు వెళ్లకపోవటంతో పూర్తిగా చెప్పని సిలబస్ తో ఈ విధంగా వెళ్లి పరీక్షలు రాయాలి అని తెలిపారు. మరొక్క సారి ప్రభుత్వం దీని పైన సమీక్ష సమావేశం చేసి పునరాలోచించాలని కోరారు.

## ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విద్యార్థినికి జనసేన పార్టీ తరుపున రూ. 56,000 ఆర్థిక సహాయం



తిరుపతి ( జనస్వరం ) : జనసేన పార్టీ తరపున, మదనపల్లికి చెందిన IIT విద్యార్థినికి ఆర్థిక సహాయంగా టీమ్ రాజకీయం మరియు దేవరాజా కిరణ్ కుమార్, అతని స్నేహితులు లండన్ నుండి 51000 పంపారు, మదనపల్లి వినాయక కంప్యూటర్స్ కు చెందిన గణేష్ గారు మరో 5000 ఇవ్వడం జరిగింది. అనిత ధరం, హరి ధరం, రెడ్డి ప్రసాద్ రాయల్ 56000 రూపాయల చెక్కును పి.వి.హరికాకు అందజేశారు. జనసేన నాయకులు, వీర మహిళలు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా అండగా ఉండేందుకు జనసేన పార్టీ ముందుందని అన్నారు. అమ్మాయి బాగా చదువుకొని సమాజానికి ఉపయోగపడేలా, ఇతరులకుఆదర్శమయ్యేలాకష్టపడాలనికోరారు.

## ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న విశాఖ జనసేన నాయకులు



విశాఖపట్నం ( జనస్వరం ) : విశాఖపట్నం జిల్లా, గాజువాక నియోజకవర్గం, 64 వ వార్డు, మత్స్యకార గ్రామం గంగవరం నుండి పెద్ద గంట్యాడ రోడ్డు మార్గం చుట్టుపక్కల కంప తుప్పులు ఎక్కువగా పెరిగిపోయి రోడ్డు మీదికి వచ్చేయడం వల్ల నిత్యం ప్రమాదాలు జరిగి ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 64 వ వార్డు కార్పొరేటర్ శ్రీ దల్లి గోవిందరాజు గారిని గ్రామ ప్రజలు కలిసి ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరగా జీ.వీ.ఎం.సీ అధికారులతో మాట్లాడి జె.సి.బిని రప్పించి కంచె తుప్పలు తీయించి రహదారి శుభ్రం చేయడం జరిగింది. మంచి పనులను చేస్తున్నందుకు గ్రామ ప్రజలు జనసేన నాయకులను అభినందిస్తున్నారు.

## వైసీపీ నాయకులు పంథాలు పక్కన పెట్టి ప్రజల కోసం పరిపాలన అందించండి : జనసేన నాయకులు ఇటికోటి క్రాంతి కుమార్




రాప్తాడు ( జనస్వరం ) : అనంతపురం జిల్లా చెన్నేకొత్తపల్లి లో MRO ఆఫీస్ కోసం కొత్త భవనాన్ని నిర్మించి సంవత్సరాలు గడిచినా కూడా కొత్త భవనాన్ని వాడకుండా శిథిలావస్థలో ఉన్న పాత భవనాన్నే వాడుతున్నారు. ఇంతకుముందు తెలుగుదేశం ప్రభుత్వంలో ఆ భవనాన్ని నిర్మించారు. కాబట్టి ఇప్పుడు వైయస్సార్సీపి ప్రభుత్వంలోఆభవనాన్నిప్రారంభిస్తేతెలుగుదేశం వాళ్లకు పేరు వస్తుందేమో అనే ఉద్దేశంతో కొత్త భవనాన్ని ప్రారంభించలేదని స్థానిక జనసేన నాయకులు ఇటికోటి క్రాంతి కుమార్ గారు ధ్వజమెత్తారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడం లేదా ప్రజల సొమ్ముతో ఖర్చు చేసిన పనులను అభాసుపాలు చేస్తున్నారు. ప్రభుత్వం నిద్ర లేవాలని సూచించారు.

## సంపాదకీయం

"తలదించి ఒకసారి నన్ను చూడు"

"నేనెందుకు దించాలి? నిన్ను ఎందుకు చూడాలి?"

"చూస్తేనే కదా తెలుస్తుంది"

"ఇంకేం తెలియాలి? నాకు అన్నీ తెలుసు. కొత్తగా ఏముంటాయి నువ్వు చెప్పడానికి, నేను వినడానికి?"

"నిజమే...కొత్తగా తెలుసుకోవాల్సింది తప్పు... కొత్తదేమీ లేదిక్కడ!"

"నేను చెప్పేదీ అదే కదా..."

"సరే, అలాగే అనుకుందాం....ఇవి ఒకసారి చూడు...."

"ఏముంది వీటిలో?

"నువ్వే చూసి చెప్పు...."

"ఏంటిది? కొత్తగా వచ్చిన కోడలు ఇంటి పనులు చేస్తుందని పెద్దవాళ్ళు ఆశ పడితే, 'మీరే చేసుకోండి మీ పనులు బోడిముండల్లారా' అని ఆమెతోనే వాళ్ళని తిట్టించాడు. ఏంటి ఈయన?

"అదే మరి చలం మ్యాజిక్. ఆ రోజుల్లోనే ఆడవారి కష్టాలు గురించి, వాటిని ఎలా అధిగమించాలని మాట్లాడాడు. ఆధునిక తెలుగు సాహిత్యానికి ఒక అందం, అర్థం, సంపూర్ణత్వం సిద్ధింపజేసిన అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి. అందుకే అంటారు, చలం తన సమకాలీనుల కంటే వంద సంవత్సరాల ముందు జన్మించాడు కానీ అతని ఆలోచనలు ప్రస్తుత తరానికి వంద సంవత్సరాల ముందు ఉంటాయని."

— — — — — —

"సరే, ఇది చూడు"

"ఇదేంటి? పెళ్లి నాటకం ఆడటం, తొలిరాత్రినాడే ఆమెను చంపాలనుకోవడం? ఎంత క్రూరం?"

"క్రూరాన్ని తెలివితో ఎదురుకుంది ఆ అమ్మాయి. తెల్లారేదాకా మాటల్లో పెట్టడానికి కథలు చెప్పటం మొదలుపెట్టి, ఉత్కంఠ కలిగించి, చివరిలో ఆపి, మిగతాది రేపు చెప్తాను అంటే ఇక ఆమెను చంపగలడా? పనికిరాని వారిగా తయారైన రాజు కొడుకులని మార్చడానికి ఈ 'అరేబియన్ నైట్స్' లాంటివి ఉపయోగపడవా?"

— — — — — — —

"ఇప్పుడు ఇది చూడు..."

"ఎవరు ఈయన? ఏకంగా దేవుడితో ఢీ అంటున్నాడు?"

"సమాజం ప్రగతి నిరోధకంగా మారుతున్న తరుణంలో ఆ మూఢత్వం మీద యుద్ధం ప్రకటించాడు ఈయన. సాహితీ ధృవతార గురజాడ. 'మీ పేరేమిటి' రచనలో మతం పేరుతో జరిగే మోసాలను కళ్లకు కట్టినట్లు చెప్పారు."

— — — — — —

"ఇంకా చూడు. నీకు చాలా కనిపిస్తాయి"

"ఇదేంటి? నాకు అర్థం కావడం లేదు"

"ఇది 'ఎస్తర్' అని తమిళం. ఒక ఊరు, అందులో ఒక ఉమ్మడి కుటుంబం. ఆ ఊరిలో కరువు. తినడానికి మెతుకు లేక వలస వెళ్ళిపోవాలి. ఇంట్లో చావుకి సిద్ధంగా ఉన్నా చావు రాని ముసల్ది. వెంట తీసుకువెళ్ల లేక ఆమెని అక్కడే వదిలి వెళ్లాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రయాణానికి ఒక రోజు ముందు ముసల్ది చస్తుంది. కార్యక్రమాలు పూర్తి చేసి వలస వెళ్తారు. ఎస్తర్ ముసలామె పెద్ద కూతురు. ఆమెకి పోయినామె కళ్ళు గుర్తొస్తూ ఉంటాయి. పైకి చూస్తూ అలా ఉండిపోయిన కళ్ళు."

"అంటే....నువ్వు అనేది?"

"హ్మ్....చాలా సేపటికి అర్థమైంది కదూ? ముసలామెని చంపింది ఎస్తర్. కరువు కదా. మిగిలిన వారు బతకాలి మరి.... ఒళ్ళు జలదరించిందా?"

— — — — — —

# ISM ( ఇజం )



"ఇంకా చెప్పు...చాలా ఉత్సుకత రేపుతున్నాయి నువ్వు చెప్పేవి... "

ఇంకా చెప్పాలంటే...

ఒక ప్రేమచంద్—బీదా బిక్కి, మధ్యతరగతి తలపోట్లు అన్నీ నెత్తికి ఎత్తుకున్నాడు. కులాల వ్యవస్థ, అంటరానితనం గురించి 'సద్గతి' అని మురికి పట్టేసిన సమాజం గురించి ఉన్నది ఉన్నట్లు చెప్పాడు.

ఒక గొగోల్—ఓ గుమస్తా, ఆయన చలి కోటు గురించి 'ది ఓవర్ కోట్' అని వ్రాశాడు. కొందరికి కనీస మర్యాద ఇవ్వని ఈ సమాజంలో ఆ మర్యాద పొందడానికి అతగాడు ఈ కోటు ద్వారా చేసే ప్రయత్నం. 170 ఏళ్ల క్రితం సాక్షాత్కారం కలిగించిన కథ. గొగోల్ అందించిన ఆ టార్చ్ ఆ తర్వాత చాలా మందికి ఉపయోగ పడింది.

ఒక ఖలీల్ ఫిబ్రన్— జీవితానికి తన మనసు లోతుల్ని గానం చేసే గాయకుడు దొరకనప్పుడు, అది తన మనసుని విప్పి చెప్పడానికి ఒక తాత్వికుడు వెతుక్కుంటుంది, అని తను చదివిన జీవితం మీద గొప్ప తత్వ బోధ చెప్పాడు.

ఒక చాగంటి సోమయాజులు (చాసో)—కళింగాంధ్ర నేలకు పేరు తెచ్చిన రచయిత. 'చా.సో కథలు' ఒక ఎత్తు అయితే, 'ఎందుకు పారేస్తాను నాన్నా' అని దిగువ తరగతి ప్రజల స్థితిగతులకు అద్దం పడుతూ ఒక చిన్నారి హృదయాన్ని హృద్యంగా చిత్రీకరించిన కథ మరో ఎత్తు. ప్రతి తల్లిదండ్రులు తప్పనిసరిగా చదివి ఆచరణలో పెట్టితీరాలనే నీతి చెప్పిన కథ."

ఒక సింగమనేని నారాయణ—రాయలసీమ అస్తిత్వ పోరాటానికి సాహితీ పరిమళాలద్దిన కళారత్న. 'న్యాయమెక్కడ' అన్న తొలికథ. ఆయన ఏ రంగం గురించి కథలు రాసినా అందులో రైతులు, వ్యవసాయం అంతర్లీనంగా ఉంటాయి.

ఒక కాళీపట్నం రామారావు (కారా మాష్టారు)—ఒక కథా రచయితగా ఎన్నో కథలు వ్రాశారు. ఒక ఉపాధ్యాయుడు తల్చుకుంటే పిల్లలతో ఎలాగైనా చదివిస్తాడు. అందుకే కాబోలు 'కథానిలయం' ప్రారంభించి అందులో రెండువేలకు పైగా కథల సంపుటాలు, కథా రచన గురించిన పుస్తకాలను ఉంచారు.

'ఒక్క సిరాచుక్క లక్షమెదళ్ల కదలిక' అని నినదించిన కాళోజీ, తెలంగాణ నిత్యస్ఫూర్తి. "చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో" అని శ్రీ కందుకూరి వీరేశలింగం. భారతీయత మీద, తెలుగుదనం తెలుగుదనం మీద అభిమానంతో పాటు తన అభిప్రాయాలను, ఇష్టాయిష్టాలను నిక్కచ్చిగా తెలిపుతూ తన రచనల్లో లోకానుభవం చూపిన విశ్వనాథ సత్యనారాయణ.

ఓ డాక్టర్... ఎందుకు విప్లవకారుడు అయ్యాడు? గాయపడిన తన శత్రువులకు ఎందుకు వైద్యం చేశాడు? "హస్తా లా విక్టోరియా సియెంప్రే" (వీర మరణం పొందే వరకూ విజయం కొరకే) అని ఎందుకు నినదించాడు? అదే చే గువేరా. ప్రపంచం వ్యాప్తంగా యువతకు చే గువేరా అంటే విపరీతమైన అభిమానం. నిరాశ, నిస్పృహల్లో కూరుకుపోయిన వారు చే జీవితంలో ఘట్టాల్ని తెలుసుకొని తిరిగి చైతన్యం తెచ్చుకుంటున్నారంటే అతిశయోక్తి కాదేమో.

— — — — — — —

"బాబోయ్...ఇన్ని ఉన్నాయా తెలుసుకోవడానికి?"

"మరే, కొత్తగా తెలుసుకోవాల్సింది తప్పు... కొత్తదేమీ లేదిక్కడ!" ఇవన్నీ నాకు ఎందుకు చెప్పినట్టు?

చెప్పినట్టుకాదు, నేర్పినట్టు. మనల్ని మనం తెలుసుకోవాలన్నా, మలచుకోవాలన్నా, మనది కాని ప్రపంచాన్ని చూడాలన్నా, ఎదుట వారి వైపు నుండి ఆలోచించాలన్నా, తర్వాత అలాంటి సందర్భం వస్తే వాళ్ళ సమస్యని అర్థం చేసుకోవాలన్నా, ఒకర్ని ప్రేమించాలన్నా, ఒక నాయకుడిని అనుసరించాలన్నా, అతని సిద్ధాంతాలు, రాజకీయవాదం తెలియాలన్నా....ఇలా ఏది తెలుసుకోవాలన్నా నువ్వు తలదించటం ముఖ్యం.

"ఇంతకీ నువ్వు ఎవరో, ఏం చేస్తావో చెప్పలేదు?"

"నేను పుస్తకం. నువ్వు తలదించి నన్ను చదివితే, నిన్ను తలెత్తుకునేలా చేసేది నేనే....! మస్తకాన్ని కూడా మార్చే పుస్తకం గొప్పది." మనం చదివే పుస్తకం మన జీవితాన్ని మార్చి వేయగలదు. అది యండమూరి 'విజయానికి అయిదు మెట్లు' పుస్తకంలో మనిషి వ్యక్తిత్వ వికాసం, మనో విజ్ఞానం పెంపొందేలా కావచ్చు, విప్లవానికి సంబందించిన పోరాటం జరిగేటప్పుడు "మీరు ఎటువేపు" అన్న ప్రశ్న తలెత్తినప్పుడు సమాధానం దొరకచ్చు, శ్రీశ్రీలాంటి ఒక ఒక అభ్యుదయ కవి జీవిత సత్యాలు ద్వారా స్ఫూర్తి పొందచ్చు.... అందుకే అన్నారు ఆయన... "కుదిరితే పరిగెత్తు...లేకపోతే నడువు... అదీ చేతకాకపోతే..పాకుతూ పో...అంతేకాని ఒకే చోట అలా కదలకుండా ఉండిపోకు" అని. What is your 'Ism?' నీ 'ఇజం' ఏంటి అంటే ఏం చెప్తావ్? నువ్వు నమ్మిన సిద్ధాంతం కదూ? దాని ప్రేరణ ఎక్కడ అంటే? వెతుకు, తలదించి చదువు. నీ 'ఇజం' అక్కడ నుండే ప్రారంభం కాగలదు.

పైన సంభాషణలో ప్రస్తావించిన రచనలు, ఇంకా బోలెడు చాలా మంది ఇప్పటికే చదివి ఉంటారు. "ఒక పుస్తకం చదువుతున్నాం అంటే మనం ఒక వ్యక్తి యొక్క గాత్రం వింటునట్టు, బహుశా అది వెయ్యేళ్ళ క్రితం మరణించిన వ్యక్తి కావొచ్చు, పుస్తక పఠనం అంటే సమయం ద్వారా ప్రయాణించడం" అన్న కార్ల్ సాగన్ మాటలని ఒకసారి గుర్తు చేసుకుంటూ, అలా చదవనివారు ఉంటే, ఈ సంపాదకీయం వారికి ఒక ప్రోత్సాహం, ఒక నాంది కావాలని మా ఆశ. కళ్ళతో అక్షరాల్ని ఏరుకుంటూ ఊహాలోకాల్లో మనల్ని మనం కోల్పోతాం, అదే పుస్తక పఠనం. ఇందులో నుండి ప్రేమలు పుట్టాయి, విరహాలు ఆవిరైపోయాయి. విప్లవాలు పుట్టాయి, వీరులు పరిచయం అయ్యారు.

హ్యాపీ రీడింగ్....

సర్వేజనా సుఖినోభవంతు..

#Written BY

తెలుగు అమ్మాయి

ట్విటర్ ఐడి : @telugulessaa



గమనిక : మీకు కావాల్సిన న్యూస్ మీద క్లిక్ చేస్తే ఆ న్యూస్ కి సంబంధించిన తదితర వెబ్సైట్ లో న్యూస్ చదవగలరు.

## ఆక్సిజన్... అత్యవసర ఔషధాల కొరతపై రాష్ట్ర ప్రభుత్వానికి ఎందుకింత నిర్లిప్తత?

( మొదటి పేజీ తరువాయి )

ఉన్న లెక్కలు తప్పు అంటూ అధికారులు ప్రకటనలు ఇస్తున్నారు. కరోనా మరణాల లెక్కలను ఈ ప్రభుత్వం దాయగలదు... మరి కరోనాతో చనిపోయిన వారి కుటుంబీకుల కన్నీటికి అడ్డుకట్ట వేయగలరా? రాష్ట్రంలో ఓ వైపు కరోనా ఉత్పాతం ఉంటే ఇంటింటికీ ఇంటర్నెట్ ఇవ్వడం గురించి, మహిళలకు మేకలు, గొర్రెలు ఇవ్వడం గురించి ప్రభుత్వం దృష్టిపెడుతోంది. ఇంటింటికీ కావాల్సింది ఇంటర్నెట్, మేకలు మాత్రమే కాదు – కరోనా నుంచి రక్షించే ఔషధాలు, ఆక్సిజన్ కూడా అని గ్రహించాలి. వీటిపై ముఖ్యమంత్రి శ్రీ జగన్ రెడ్డి గారు దృష్టిపెట్టి- మన రాష్ట్రం రోమ్ కాదు... మన పాలకులు నీరో వారసులూ కారు అని నిరూపించాలి. ఈ విపత్కర తరుణంలో పదో తరగతి, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం పరీక్షలను రద్దు చేయడం ద్వారా విద్యార్థులను, వారి కుటుంబాలను ముప్పు నుంచి కాపాడవచ్చు.

కరోనా రోగుల సేవల్లో నిరంతరం నిమగ్నమై ఉన్న వైద్యులు, నర్సింగ్, ఆసుపత్రి సిబ్బందిని ప్రతి ఒక్కరూ అభినందించాలి. రోగుల తాకిడి పెరుగుతున్న తరుణంలో పరిమితంగా ఉన్న సిబ్బందే ఎంతో శ్రమిస్తున్నారు. ఎన్నో భయాందోళనల నడుమ ఫ్రంట్ లైన్ వారియర్స్ గా వారు విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న వైద్యులు, నర్సులు మౌలిక వసతులకు సంబంధించి ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలి అని పవన్ కళ్యాణ్ గారు డిమాండ్ చేశారు.

## డ్రైనేజ్ వ్యవస్థను శుభ్రపరచాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోని వైనం : సోమశిల జనసైనికులు



నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు జిల్లా, అనంతసాగరం మండలం, సోమశిల గ్రామంలో కరెంట్ ఆఫీస్, శ్మశాన వాటిక దగ్గరలో చెత్త ఎక్కువ ఉంది. ఇక్కడ చెత్త ఎక్కువ ఉండడం వల్ల మురికి నీరు ఎక్కువగా ఉండిపోయి చెత్త మరింత దుర్వాసన వస్తోంది. దగ్గరలోనే ప్రజల నివాసం ఉండటం వల్ల ఆ చెత్త దుర్వాసనను భరించలేకున్నారు. ప్రస్తుతం అనారోగ్య పరిస్థితులు కూడా తలెత్తుతున్నాయి. చిన్న పిల్లలకు కూడా జ్వరాలు, వాంతులు వచ్చి అనారోగ్యపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు గ్రామ జనసైనికులు. పలుమార్లు అధికారులకు ఈ సమస్య గురించి విన్నవించినా ఫలితం లేదని అన్నారు. ప్రస్తుతం కరోనా విజృంభిస్తున్న వేళ ఇలా ప్రభుత్వ చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. ఈ సమస్యను అధికారులు వీలయినంత త్వరగా పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తులో పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## కాలుష్య కోరల్లో గాజువాక పరిసర గ్రామాలు, పట్టించుకోని అధికారుల వైనం : విశాఖ జనసేన నాయకులు



గాజువాక ( జనస్వరం ) : విశాఖపట్నం జిల్లా, గాజువాక నియోజకవర్గం, 64 వ వార్డు, గంగవరం నాలుగు గ్రామాల పరిసరాల్లో చుట్టుపక్కల ఉన్న పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యం వల్ల ముఖ్యంగా గంగవరం పోర్టు నుండి వస్తున్న పొల్యూషన్ వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పోర్టు యాజమాన్యంకి చుట్టుపక్కల ఉన్న పరిశ్రమలకి ఎన్నిసార్లు ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరిస్తున్న కాలుష్యాన్ని నివారించడం లేదు 64 వ వార్డు కార్పొరేటర్ దల్లి గోవిందరాజు గారిని కలిసి ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరగా తక్షణమే స్పందించిన ఆయన న్యాయపరంగా పోరాడుతామని చెప్పారు. నోటి మాట కాకుండా పేపరు మాటే సమాధానంగా చెప్పాలని హైదరాబాద్ నుండి ఒక టీమును రప్పించి డస్ట్ శాంపిల్ మిషన్ గంగవరం గ్రామంలో పెట్టించడం జరిగింది. శాంపిల్స్ రిజల్ట్ చెక్ చేయగా గంగవరం గ్రామం కాలుష్య కోరల్లో చిక్కి ప్రజలు తీవ్రమైన అతి ప్రమాదకరమైన రోగాల బారిన పడతారని చెప్పడం జరిగింది. తక్షణమే పొల్యూషన్ బోర్డు వారిని సంప్రదించి కాలుష్యాన్ని అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ దల్లి గోవిందరాజు గారు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన విశాఖ పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి చోడిపిల్లి ముసలయ్య గారు, విశాఖ జిల్లా జనసేన పార్టీ సోషల్ జస్టిస్ కన్వీనర్ యెరిపిల్లి నూకరాజు గారు, జనసేన నాయకులు యెరిపిల్లి నూకరాజు గారు,బడి పార్వతిరావు, ఏరిపిల్లి సోమురు, జనసేన వీరమహిళ బడి మంగవేణి, బడి రాజు, పల్లెటి జగదీష్, కోవీరి సోమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## కేశవదాసుపాలెం గ్రామంలో గ్యాస్ పైపు లీకేజీని గుర్తించి అధికారులకు తెలియజేసిన జనసైనికులు



రాజోలు ( జనస్వరం ) : తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గంసఖినేటిపల్లి మండల పరిధిలోని కేశవదాసుపాలెం గ్రామంలో బెల్లంకొండ వారి గ్రూపు సమీపంలో నివాస గృహాల మధ్య ఓఎన్జీసీ గ్యాస్ పైపు లైను లీకేజీ అయ్యింది. ఈ విషయాన్ని గమనించిన స్థానిక జనసైనికులు అధికారులకు సమాచారం అందించారు. అధికారులు వెంటనే స్పందించి సఖినేటి పల్లి ఎస్ఐ గోపాలకృష్ణగారు పైప్ లైన్లు లీక్ అవుతున్న స్థలాన్ని పరిశీలించడం జరిగింది. అనంతరం ఓఎన్జిసి అధికారులతో మాట్లాడి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకురావాలంటూ ఎస్ఐ గారు ఓఎన్జిసి అధికారులను కోరడం జరిగింది. ఇందులో సఖినేటిపల్లి ఎస్ఐ గోపాలకృష్ణగారు కేశవదాసుపాలెం వి ఆర్ ఓ నాగరాజు గారు, ఎన్నార్ై మండేల బాబి నాయుడు గారు స్థానిక జనసైనికులు ఆచంట పండు గారు, బెల్లంకొండ రామారావు గారు, ఓ ఎన్ జి సి అధికారులు సత్యనారాయణ గారు స్థలాన్ని పరిశీలించడం జరిగింది. సకాలంలో సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చినందుకు జనసైనికులను అభినందించారు. త్వరలోనే శాశ్వత పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

## నారాయణ కాలేజీల క్రింద ఉండే కాలువలను చూపిన తర్వాతే మంత్రి అనిల్ కుమార్ యాదవ్ సర్వేపల్లి కాలువ జోలికి రావాలి : కేతంరెడ్డి వినోద్ రెడ్డి



నెల్లూరు ( జనస్వరం ) : జనసేన పార్టీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి నేడు నెల్లూరు నగరంలోని శెట్టిగుంట రోడ్డు, ఆత్మకూరు బస్టాండ్ తదితర సర్వేపల్లి కాలువ నిర్వాసిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు తమ నివాసాల కూల్చివేత అంశంలో జరుగుతున్న కుట్రలను వివరించి ఆ కుట్రలను అడ్డుకుంటామంటూ బాధిత ప్రజలకు భరోసా కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో నారాయణ కాలేజీల క్రింద కాలువలు పోతున్నాయని తామొస్తే వాటిని వెలికితీస్తామని సవాళ్ళు విసిరిన మంత్రి అనిల్ కుమార్ యాదవ్ ఇప్పుడు ఆ విషయం మరచి పేదలు నివసించే సర్వేపల్లి కాలువ కట్టని కూల్చడం సిగ్గుచేటన్నారు. అనిల్ నిజాయితీపరుడైతే ముందు నారాయణ కాలేజీల క్రింద ఉండే కాలువలను నెల్లూరు ప్రజలకు చూపిన తర్వాతే ఈ కాలువని అనుకుని ఉన్న పేదల ఇళ్ళ జోలికి రావాలన్నారు. రివర్స్ టెండరింగ్ అంటూ 20 శాతం కంటే తక్కువ కోట్ చేసిన వారికే కాంట్రాక్టులు ఇచ్చే ఈ ప్రభుత్వంలో 88 కోట్ల రూపాయల విలువ చేసే ఈ కాంట్రాక్టు 20 శాతం పెరిగి 102 కోట్ల రూపాయలకు ఏవిధంగా చేరిందని ప్రశ్నించారు. రిటైనింగ్ వాల్ ముత్తుకూరు గేటు వద్దకు వచ్చి ఆగిపోతున్నదని, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోకి పోవట్లేదని బాధిత ప్రజలకు ఆయన వివరించారు.

## తక్షణమే పదో తరగతి... ఇంటర్మీడియెట్ పరీక్షలను రద్దు చేయాలి...

( మొదటి పేజీ తరువాయి )

రద్దు చేశారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గారు ప్రజల కోసం పాలన చేయాలి కానీ.. శవాలపై కాదు. ప్రభుత్వం పరీక్షల నిర్వహణపై మరోసారి పునరాలోచన చేయాలని. పరీక్షలను రద్దు చేసి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలి. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థి సంఘాలు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ప్రజాస్వామ్యయుతంగా ఉద్యమిస్తాం. కరోనా నియంత్రణ చర్యల్లో తీవ్రంగా విఫలమై... కరోనా నిర్ధారణ పరీక్షలు చేయలేక వాటిని నిలిపివేసిన ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోంది. చేతకాక కరోనా పరీక్షలు నిలిపివేసి విద్యార్థులకు మాత్రం పరీక్షలుపెట్టడం జగన్ రెడ్డి గారి ప్రభుత్వ మూర్ఖత్వాన్ని తెలియచేస్తుంది" అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో చేపట్టిన ఈ దీక్షలకు సంఘీభావంగా జనసేన తెలంగాణ వీర మహిళ విభాగం నేతలు హైదరాబాద్ లో దీక్షలు నిర్వహించారు.

## కరోనా నిబంధనలు పాటించకుండా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న మంత్రులు, అధికారులు




అనంతపురం ( జనస్వరం ) : కరోనా రెండవ దశ విస్తృతంగా వ్యాపిస్తున్న సందర్భంలో రాష్ట్రప్రభుత్వం సదుపాయాలతో పేషెంట్లను ప్రాణాలను అరచేతిలో పెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు రాష్ట్రంలో ఎక్కువ పాజిటివ్ కేసులు జిల్లాలో నమోదు ఉన్నప్పటికీ కూడా ప్రత్యేకించి పెనుగొండ నియోజకవర్గంలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మాలగుండ్ల శంకర్ నారాయణ గారు నియోజకవర్గ కేంద్రంలో ఈ రోజు వాలంటీర్లను సన్మానిస్తూ వాళ్లకు అవార్డులు ఇస్తున్నారు. ఒక బాధ్యతయుమైన మంత్రి తన బాధ్యతను మరిచి నిబంధనలు పాటించకుండా బహిరంగ సభల సన్మానాలు పెట్టుకోవడం పరిస్థితి ఎంతవరకు సబబు అని బిజెపి ప్రశ్నిస్తున్నదన్నారు. పెనుగొండ పట్టణంలో అధిక పాజిటివ్ కేసులు నమోదు అయితే దానికి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి దానికి బాధ్యత వహించవలసి ఉంటుంది. ఒక బాధ్యతాయుతమైన మంత్రిగా ఉండి కూడా కనీస పరిజ్ఞానం నిబంధనలు పాటించకుండా ఏదో ఇప్పుడే అంతా మునిగిపోయింది అన్నట్లు వాలంటీర్లకు సన్మానాలు చేయడం అవార్డు ఇవ్వడం మంత్రి స్థాయికి తగని తగనిది. ఒకవైపు జిల్లాలో ఆస్పత్రుల్లో కనీస సౌకర్యాలు లేక ఆక్సిజన్ లేక అంబులెన్స్ లేక సిబ్బంది కొరతతో జిల్లా కేంద్రంలోని ఆస్పత్రుల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, సర్వజన ఆసుపత్రి లో కూడా కనీస సౌకర్యాలు లేని పరిస్థితి ఈరోజు ఆస్పత్రిలో అయితే రోగికి కి సహాయం చేసే సిబ్బంది లేరు.

## జనసేన ప్రెస్ నోట్స్

### జనసేన మద్దతుదారులు గెలిచారనే అక్కసుతో దాడులు - శ్రీ నాదెండ్ల మనోహర్ గారు...

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన మద్దతుదారులు గెలిచిన గ్రామాల్లో వైసీపీ వాళ్ళు చేస్తున్న దాడులు, అరాచకాలు రోజు రోజుకీ శ్రుతి మించిపోతున్నాయి. తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గంలోని తూర్పు గానుగూడెం గ్రామంలో జనసేన నాయకుడు శ్రీ గళ్ళా రంగాపైనా, పార్టీ కార్యకర్తలపైనా వైసీపీ వాళ్ళు దాడులకు తెగబడి తీవ్రంగా గాయపరిచారు. ఆ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుదారులు ఘన విజయం సాధించారనే అక్కసుతో అధికార పార్టీ వాళ్ళు దాడులకు దిగారు. మంగళవారం రాత్రి తూర్పు గానుగూడెంలో చోటు చేసుకున్న దాడులు, తదనంతర పరిణామాలు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉన్నాయి. ఈ ఘటనను పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారి దృష్టికి జిల్లా నాయకులు తీసుకువచ్చారు. తూర్పు గానుగూడెంలో చోటు చేసుకున్న పరిణామాలపై ప్రజాస్వామ్యయుతంగా పోరాడాలని పార్టీ అధ్యక్షులు సూచించారు. ఈ దాడుల వెనక వైసీపీ నేతల ప్రమేయం ఉందని గ్రామం అంతా చెబుతున్నా పోలీసులు ఇప్పటి వరకూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం ఈ దాడులకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన శ్రీమతి గళ్ళా సత్యశ్రీ, ఆమె భర్త శ్రీ రంగాపైనా, వారి వెన్నంటి ఉన్న జనసేన శ్రేణులపైనా ఎన్నికల్లో గెలిచినప్పటి నుంచీ అధికార పార్టీవాళ్ళు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఇందుకు పరాకాష్టగా దాడి ఘటన చోటు చేసుకొంది. పోలీసు ఉన్నతాధికారులు ఈ ఘటనపై సత్వరమే విచారణ చేపట్టి అధికార పార్టీ నేతల అండతో.. జనసేన నాయకులు, శ్రేణులపై హింసకు పాల్పడ్డవారిని అరెస్టు చేసి తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

### ఉపాధ్యాయులకు కోవిడ్ కేంద్రాల్లో డ్యూటీలు వేసి విద్యార్థుల జీవితాలతో ఆడుకొంటున్నారు.

ప్రజల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జగన్ రెడ్డి గారికి ఏ మాత్రం బాధ్యత లేదని అర్థం అవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా రోజురోజుకీ కోవిడ్ కేసులు పెరుగుతూ ఉంటే పదో తరగతి, ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం పరీక్షలు రద్దు చేయమని విద్యావేత్తలు, ఉపాధ్యాయ వర్గాలు, విద్యార్థుల తల్లితండ్రులు కోరుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తోంది.

ప్రభుత్వ మూర్ఖత్వానికి పరాకాష్ట – ఉపాధ్యాయులను కోవిడ్ కేంద్రాల్లో విధులకు పంపించడం. ఈ అర్థం లేని చర్యకు శ్రీ జగన్ రెడ్డి గారి సొంత జిల్లా కడపలోనే శ్రీకారం చుట్టారు. విద్యార్థుల యోగక్షేమాలను ఏ మాత్రం పట్టించుకోకుండా ఉపాధ్యాయులను కోవిడ్ కేంద్రాలకు పంపించడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. పదో తరగతి విద్యార్థులకు ఇప్పటికీ తరగతులు నడుపుతున్నారు. ప్రతి విద్యార్థికి మూడు మాస్కులు ఇచ్చి, షెడ్యూల్ ప్రకారమే పరీక్షలు నిర్వహిస్తామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పదేపదే చెబుతున్నారు. ఆయన మాటలు వింటుంటే ఈ ప్రభుత్వానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, వారి కుటుంబాల ఆరోగ్యక్షేమాల గురించి పట్టింపు లేదని అర్థం అవుతోంది.

విద్యార్థుల తల్లితండ్రులు భయంతో ఉన్న తరుణంలో ఉపాధ్యాయులను కోవిడ్ కేంద్రాల్లో డ్యూటీకి పంపించడం ఏమిటి? ఆ ఉపాధ్యాయులే పదో తరగతి పిల్లలకు పాఠాలు చెప్పాలి.... తదుపరి పరీక్షలు నిర్వహించాలి. అంటే విద్యార్థులను కరోనా ముంగిట నిలిపే పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వమే కల్పిస్తోంది. పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలకు సుమారు 16.5 లక్షల మంది విద్యార్థులు వెళ్లాల్సి ఉంది. పాఠాలు చెప్పేవారిని కోవిడ్ కేంద్రాల దగ్గర ఉద్యోగం చేయమని, ఆ తరవాత పిల్లలకు పరీక్షలుపెట్టమంటే – అన్ని లక్షల మంది పిల్లలను, వారి కుటుంబాలను ముప్పులోకి నెట్టడమే అవుతుంది.

ప్రభుత్వం పంతాలు పట్టింపులకు పోకుండా పదోతరగతి,ఇంటర్మీడియెట్మొదటిసంవత్సరం పరీక్షలను తక్షణమే రద్దు చేయాలి. సి.బి.ఎస్.ఈ., తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల తరహాలోనే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా ఆలోచన చేయాలి. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడవద్దు. ఉపాధ్యాయులను కోవిడ్ కేంద్రాల దగ్గర విధులను నుంచి ఉపసంహరించుకోవాలి అని నాదెండ్ల మనోహర్ గారు తెలిపారు.

### జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు... హెల్త్ కార్డులు ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్షమే

వైసీపీ పాలన మొదలనప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా పాత్రికేయులకు అక్రెడిటేషన్ కార్డులు, ఆరోగ్య బీమా కార్డుల జారీ కూడా సక్రమంగా చేపట్టడం లేదు. నిబంధనల పేరుతో వేల మంది రిపోర్టర్లకు అక్రెడిటేషన్ కార్డులు నిలిపివేశారు. పట్టణ ప్రాంత, మండల స్థాయి విలేకర్లు ఈ గుర్తింపు కార్డులు లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులుపడుతున్నారు. బస్సు పాసులకు కూడా దూరం చేసిన ఘనత శ్రీ జగన్ రెడ్డి గారి ప్రభుత్వానిదే.

జర్నలిస్టులకు సంబంధించిన హెల్త్ స్కీమ్స్ కూడా అమలు కావడం లేదు. కరోనా విజృంభణ మొదలైనప్పటి నుంచి విలేకర్లు ప్రాణాలకు తెగించి రిపోర్టింగ్ చేస్తున్నారు. ఈ మహమ్మారి విషయంలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వాళ్ళ ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిపెట్టాల్సి ఉండగాఆబాధ్యతనువిస్మరించింది. హెల్త్ కార్డులు కూడా సక్రమంగా ఇవ్వకపోవడం వల్ల కరోనా బారినపడ్డ పాత్రికేయులు, వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రుల్లో చేరి ఆర్థికంగా చితికిపోతున్నారు. ఇప్పటికే కొందరు పాత్రికేయ మిత్రులు, వారి కుటుంబ సభ్యులు కరోనా మూలంగా ప్రాణాలు విడిచారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం- జర్నలిస్టులను ఫ్రంట్ లైన్ వారియర్స్ గా గుర్తించి, వారి సంక్షేమంపై దృష్టిపెట్టాలి. నిబంధనల పేరుతో పట్టణ, నియోజకవర్గ, మండల స్థాయి విలేకర్లకు అక్రెడిటేషన్, హెల్త్ కార్డులు రాకుండా పాలకులు మోకాలు అడ్డటం మానుకోవాలి.రాష్ట్రసమాచారశాఖఅనుసరిస్తున్న ఈ నిర్లక్ష్య ధోరణి చూస్తే శ్రీ జగన్ రెడ్డి గారికి, ఆయన మంత్రులకు విలేకర్ల సంక్షేమంపై ఏ మాత్రం బాధ్యత లేదని వెల్లడవుతోంది. రాష్ట్ర, జిల్లా స్థాయి రిపోర్టర్లతోపాటు పట్టణ, నియోజకవర్గ, మండల స్థాయి విలేకర్లకు తక్షణమే అక్రెడిటేషన్, హెల్త్ కార్డులు జారీ చేయాలి. జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు కరోనా వ్యాక్సిన్ వేయించే బాధ్యతను సమాచార శాఖ తీసుకోవాలి అని నాదెండ్ల మనోహర్ గారు డిమాండ్ చేశారు.

### ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 6 డివిజన్లలో జనసేన పోటీ...

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో జనసేన-బీజేపీ పొత్తులో భాగంగా జనసేన పార్టీ అభ్యర్థులు 6 స్థానాల్లో, మిగిలిన చోట్ల భారతీయ జనతా పార్టీ పోటీకి సిద్ధమయ్యారు. 23, 48, 28, 16, 8, 51 డివిజన్లు జనసేన పార్టీకి కేటాయించారు.

ఖమ్మం నగరంలోని 60 డివిజన్లలో ఇరు పార్టీల శ్రేణులు పరస్పర సమన్వయంతో గెలుపు కోసం కృషి చేయాలని ఇరు పార్టీల నేతలు నిర్ణయించారు.

జనసేన అభ్యర్థులు వీరే..

1. మిరియాల జగన్- 23వ డివిజన్
2. ధనిశెట్టి భానుమతి- 48వ డివిజన్
3. భోగా హరిప్రియ- 28వ డివిజన్
4. బండారు రామకృష్ణ- 16వ డివిజన్
5. బోడా వినోద్- 8వ డివిజన్
6. సింగారపు చంద్రమౌళి- 51వ డివిజన్

### కరోనా ఉధృతిలో 10వ తరగతి పరీక్షలు నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వ మూర్ఖత్వమే - శ్రీ పవన్ కళ్యాణ్ గారు...

కరోనా తీవ్రత వల్ల ఆరోగ్య విపత్తు తలెత్తి ప్రజలందరూ తీవ్ర భయాందోళనలో ఉంటే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మాత్రం తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు అన్న చందాన వ్యవహరిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో అనేక పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు కరోనా బారినపడ్డారు. అదే విధంగా అనేక జూనియర్ కాలేజీలు, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు, వాటి హాస్టళ్లలో ఉన్నవారు ఈ వైరస్ సోకి ఇబ్బందులుపడుతున్నారు. కరోనా సెకండ్ వేవ్ వల్ల నిత్యం వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తాను చెప్పిన షెడ్యూల్ ప్రకారమే 10వ తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించడం ప్రభుత్వ మూర్ఖత్వ పోకడ అని అర్థం అవుతోంది.

45ఏళ్ళు దాటినవారు... దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారు...వృద్ధులు... చిన్నారులను కరోనా ముప్పు నుంచి జాగ్రత్తగా కాపాడుకోవాలి అని వైద్య నిపుణులు పదేపదే చెబుతూ ఉన్నారు. ఎటువంటి లక్షణాలు చూపించకుండా కరోనా వైరస్ మానవాళిపై దాడి చేస్తుంటే – పదో తరగతి, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు క్లాసులు, పరీక్షలు నిర్వహిస్తామని చెప్పడం పాలకులకు ప్రజల యోగక్షేమాలు, ఆరోగ్యంపై ఏ మాత్రం బాధ్యత లేకపోవడమే అవుతుంది. తరగతులు, పరీక్షల కోసం వెళ్ళి వచ్చే విద్యార్థుల ద్వారా వైరస్ మరింత వ్యాప్తి చెందే ప్రమాదం పొంచి ఉంది. పదో తరగతికి 6.4 లక్షల మంది, ఇంటర్మీడియెట్ కు 10.5 లక్షల మంది విద్యార్థులు ఉన్నారు. అంటే సుమారుగా 16.5 లక్షల మందిని, వారి కుటుంబాలను ప్రభుత్వం నేరుగా కరోనా ముప్పులోకి గెంటి వేస్తున్నట్లే. ఆ విద్యార్థుల కుటుంబాల్లో 45ఏళ్ళు పైబడినవారు, వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఉంటారు. వారందరినీ కరోనా చుట్టుముడితే బాధ్యత ఎవరు తీసుకుంటారు?

పరీక్షల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం సమర్థించుకుంటున్న తీరుహాస్యాస్పదంగాఉంది. పదో తరగతి పరీక్షలు నిర్వహించకపోతే మిలట్రీ ఉద్యోగాలు కోల్పోతారు అనడం అర్థరహితం. ఇప్పటికే సి.బి.ఎస్.ఈ. 10వ తరగతి పరీక్షలు రద్దు చేశామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. పొరుగున తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ పరీక్షలు రద్దు చేసింది. సి.బి.ఎస్.ఈ., తెలంగాణ విద్యార్థులకు లేని ఇబ్బదులు ఏపీలో ఎందుకు తలెత్తుతున్నాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. 2020లో 10వ తరగతి విద్యార్థులకు ఇచ్చిన సర్టిఫికెట్స్ జారీలో రాష్ట్ర విద్యా శాఖ చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకొనేందుకే ఇప్పుడు పరీక్షలు నిర్వహిస్తూ అందరినీ ఇబ్బందులు పాల్జేస్తున్నారు. గత తప్పిదాలను సరిదిద్దుకోకపోగా మరిన్ని తప్పులు చేసి ప్రజలను కరోనా ముంగిట నిలబెడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం 11వ తరగతి, తెలంగాణ ప్రభుత్వం ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు రద్దు చేసి పైతరగతులకు ప్రమోట్ చేస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కూడా ఇదే తరహాలో నిర్ణయం తీసుకోవాలి. 10వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలను తక్షణమే రద్దు చేసి పైతరగతులకు ప్రమోట్ చేయాలి.

కరోనా సెకండ్ వేవ్ విషయంలో ప్రభుత్వ యంత్రాంగాల్లోసన్నద్ధత,ప్రణాళికతగినవిధంగా లేవు. కరోన సెకండ్ వేవ్ విషయంలో ప్రజలను మరింతగా అప్రమత్తం చేయలేకపోయాయి. ఫలితంగా కేసుల సంఖ్య అనూహ్యంగా పెరిగిపోతూ మందుల కొరత, ఆక్సిజన్ నిల్వలు లేకపోవడం నుంచి ఆసుపత్రుల్లో బెడ్స్ కూడా అందుబాటులో లేకుండాపోయాయి.

( మిగతా పూర్తిగా వెబ్సైట్ నందు చదవగలరు. )

## జనసైనిక్ పంచ్

సీతల్ కిరణ్ ( జనసైనికుడు )

» పది, ఇంటర్ సర్టిఫికెట్ విలువల గురించి మాట్లాడటం అవసరమా రెడ్డి నీకు? మహా అయితే ఏమౌతుంది. నిన్ను నీపార్టీలో ఎమ్మెల్యేలను ఆదర్శంగా తీసుకుని పాలిటీషియన్స్ అవుతారు. దేశంలో విద్యార్హత అవసరంలేని ఉద్యోగం అంటూ ఏదైనా ఉందంటే అది రాజకీయం మాత్రమే కదా. నీ ఎమ్మెల్యేలకు చదువున్నా తెలివి సున్నా...

## పదవ తరగతి పరీక్షలను తక్షణమే రద్దు చేయాలి : జనసేన బాడిశ మురళీకృష్ణ




జగ్గయ్యపేట (జనస్వరం) : కరోనా మహమ్మారి విస్తృతంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో పదవ తరగతి పరీక్షలు రద్దు చేయాలనీ నియోజకవర్గ జనసేన పార్టీ నేత బాడిశ మురళీకృష్ణ ఒక ప్రకటన లో తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా తీవ్రత వల్ల ఆరోగ్య విపత్తు తలెత్తి ప్రజలందరూ తీవ్ర భయాందోళన లో ఉంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్న తీరును వ్యవహరిస్తుంది ఇప్పటికే రాష్ట్రంలో అనేక పాఠశాలలు సంక్షేమ వసతి గృహల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు కరోనా బారినపడ్డారు. అదే విధంగా అనేక జూనియర్ కాలేజీలు, ప్రైవేట్ కోచింగ్ సెంటర్లు వాటి హాస్టల్ లో ఉన్నవారు ఈ వైరస్ సోకి ఇబ్బందులు పడుతున్నారు. కరోనా సెకండ్ వేవ్ వల్ల నిత్యం వేల సంఖ్యలో కేసులు నమోదవుతుంటే ప్రభుత్వం తాను చెప్పిన షెడ్యూల్ ప్రకారమే పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించడం ప్రభుత్వ మూర్ఖత్వ పోకడ అని అర్థమవుతుంది. దీర్ఘకాళిక సమస్యలు ఉన్నవారిని వృద్ధులని మరియు చిన్నారులను కరోనా ముప్పునుంచి జాగ్రత్తగా కాపాడుకోవాలి అని వైద్య నిపుణులు పదే పదే చెబుతూ ఉన్నారు. ఎటువంటి లక్షణాలు చూపించకుండా కరోనా వైరస్ మానవాళిపై దాడి చేస్తుంటే పదోతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు క్లాస్ లు పరీక్షలు నిర్వహిస్తామని చెప్పడం పాలకుల కు ప్రజల యోగక్షేమలు ఆరోగ్యం పై ఏ మాత్రం బాధ్యత లేకపోవడమే అవుతుంది. కావున ప్రభుత్వం మరొక్కసారి పునరాలోచన చేసి చిన్నారుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పరీక్షలను రద్దు చేయాలనీ బాడిశ మురళీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మినీ లాక్ డౌన్ అమలు చేయాలి : జనసేన నాయకులు రాహుల్ సాగర్




ఎమ్మిగనూరు ( జనస్వరం ) : కర్నూలు జిల్లాలో రోజురోజుకు పెరుగుతున్న కరోనా కేసుల దృశ్య ముందు జాగ్రత్త చర్యగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మినీ లాక్ డౌన్ అమలు చేయాలని కోరారు ఈ సందర్భంగా జనసేన మండల అధికార ప్రతినిధి రాహుల్ సాగర్, వెంకటేష్ షబ్బీర్ రవి మాట్లాడుతూ రెండో దశ కరోనా చాలా తీవ్రంగా ఉందని ఇలాంటి పరిస్థితుల్లో మినీ లాక్ డౌన్ తప్ప వేరే మార్గం లేదని కావున అధికారులు ప్రజా ఆరోగ్య దృష్ట్యా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో కరోనా మహమ్మారి కట్టడి లో భాగంగా ఎమ్మిగనూరు నియోజకవర్గం నందు మినీ లాక్ డౌన్ అమలు చేయాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో పదవతరగతి, ఇంటర్ పరీక్షలు పెట్టడం అధికార పార్టీ అవివేకతనమని ధ్వజమెత్తారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఈ పరీక్షల వల్ల కరోనా కేసులు పెరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## అగ్ని ప్రమాద బాధితులకి నిత్యావసర సరుకులు అందించిన జనసేన నాయకులు గొర్లె సూర్యనారాయణ



శ్రీకాకుళం (జనస్వరం) : లావేరు మండలం, అదపాక గ్రామంలో అర్ధరాత్రి సమయంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ అగ్ని ప్రమాదంలో సుమారుగా 19 కు పైగా ఇల్లులు అగ్నికి ఆహుతి అయ్యాయి. 25 కుటుంబాలు అగ్నిప్రమాదానికి గురైన ఒక్కొక్క బాధిత కుటుంబానికి జనసేన నాయకులు గొర్లె సూర్యనారాయణ గారు ఒక్కొక్క బాధిత కుటుంబానికి 5kgల బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందించారు. అలాగే ఈ విషయం తెలుసుకున్న శ్రీకాకుళం వర్తకులు సప్తగిరి టెక్స్ టైల్స్ యాజమాన్యం ఈ కుటుంబాలకు వస్త్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎప్పుడు కష్టం వచ్చినా అందుబాటులో ఉంటానని తెలిపారు. మాట్లాడుతూ అలాగే ప్రతీ బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని తెలియజేసారు. అలాగే ప్రతీ బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని తెలియజేసారు.

## చనిపోయిన NTV రిపోర్టర్ నంద్యాల శ్రీనివాస్ కుటుంబంకు జనసేన పార్టీ తరపున ఆర్థిక సహాయం అందించిన రాయపూడి వేణుగోపాల్ రావు



అవనిగడ్డ ( జనస్వరం ) : కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం, కోడూరు మండలం, NTV రిపోర్టర్ గా పనిచేస్తున్న నంద్యాల శ్రీనివాస్ కరోనాతో పోరాడి చనిపోయిన విషయం అందరికీ తెలిసినదే. సమాజంలో నాలుగోవ స్తంభంగా ఉన్న వ్యవస్థలో పనిచేస్తున్న మిత్రులు కరోనాకు బలి అవ్వటం చాలా బాధాకరం. ప్రజలకు, ప్రభుత్వంకు వారధిలాగా ఉండి అందరి కష్టాలు, బాధలు సమాజంకు తెలిపి న్యాయం చేస్తున్న ఈలాంటి మీడియా మిత్రులకు ఇలాంటి కష్టాలు వస్తే ఎలా ఆ కుటుంబం తట్టుకుంటుంది. పాలకులు, పత్రికా యజమానులు ఒక్క సారి మీడియా మిత్రులు బాధలు అర్థం చేసుకోవాలని జనసేన నాయకులు రాయపూడి వేణుగోపాల్ రావు గారు అన్నారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో జనసేన పార్టీ తరపున 5000/ రూపాయలు ఆర్థిక సహాయం చెయ్యటం జరిగింది. కోడూరులో శ్రీనివాస్ నివాసంకు వెళ్ళి శ్రీనివాసు రావు తల్లి వెంకటసుబ్బమ్మ, భార్య సరిత పిల్లలు నాగ వెంకట చైతన్య, చక్రదీప్ లతో మాట్లాడి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం, నియోజకవర్గం ఎంఎల్ఏ ఆదుకోవాలని కోరారు. ఆయన ప్రజలు అందరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవసరం అయితే బయటకు రావాలని మాస్కులు, శానిటైజర్ వాడాలని కోరారు.

## ప్రస్తుత పరిస్థితులు చూస్తే ప్రభుత్వ అసమర్థ పాలనకు అద్దం కడుతోంది : జనసేన నాయకులు గంధం శెట్టి దినకర్ బాబు




కడప ( జనస్వరం ) : ప్రస్తుతం మానవులను గడగడలాడిస్తున్న కరోనా వైరస్ నిరోధించే కార్యక్రమంలో రైల్వేకోడూరు ప్రజానీకానికి ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తున్నదని జనసేన పార్టీ స్థానిక నాయకులు గంధం శెట్టి దినకర్ బాబు ఆరోపించారు. మార్చి నెల రెండవ వారంలో లేదా మూడవ వారంలో మొదటి కోవ్యాక్సిన్ టీకా డోస్ వేసుకున్న ప్రజలకు ఇంతవరకు రెండవ టీకా వేయడం లేదన్నారు. టీకా స్టాక్ లేకపోవడం కారణంగా రెండో డోస్ అందించడంలో హెల్త్ అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలోనే ప్రభుత్వ యంత్రాంగం, స్థానిక నాయకత్వం, హెల్త్ అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ప్రజల ఆరోగ్యం మిగతా జిల్లాలలో ఎలా ఉందో ఒక్కసారి ప్రజలు ఆలోచించుకోవాలి అన్నారు. 2వ డోస్ సకాలంలో అందని కారణంగా ప్రజలు తాము తెలియకుండానే కరోనా బారిన పడుతున్నారని భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. కడప జిల్లాకు పక్కనే గల జిల్లాల్లో దొరికే ఈ రకం టీకలు కడప జిల్లాలోనే ఎందుకు దొరకడం లేదని ప్రశ్నించారు. కోవిడ్ సెంటర్ ఏర్పాటు చేయడం సంతోషకర వార్త అంటూనే అన్నిరకాల సదుపాయాలను కోడూరు కోవిడ్ సెంటర్ లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జనస్వరం
అక్షరమే ఆయుధం ✍
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా ? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా ? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా ? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl